## అధ్యాపకుడికి డాక్టరేట్

తిమ్మాపూర్ రూరల్, అక్టోబర్ 20: శ్రీ చైతన్య కళాశాల ఎంబీఏ విభాగం అధ్యాపకుడు ఉదయ్‌కుమార్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసిందని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. కళాశాల చైర్మన్, డైరెక్టర్ నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసాద్‌రాజు, పాలనాధికారి ఉదయ్‌కు అభినందనలు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

CHANGE OF NAME

★I, MITTAPELLI THIRUPATHI, S/o. Malla Reddy, R/o. 5-2, Pathipaka, Dharmaram, Peddapalli, TS. Changed My Name as MITTAPELLI THIRUPATHI REDDY, S/o. Malla Reddy.
NT-320790

CHANGE OF NAME

I, AMBALA SANTHOSHA (New Name), previously called A. SANTOSHINI (Old Name), and resident of H.No. 2-186, Godisala Village, V Saidapur Mandal, Karimnagar Dist.- 505 468, Telangana State, India and solemnly declare.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# తెలంగాణ పథకాలు అద్భుతం

- గ్రామాల్లో తిరుగుతుంటే ఎంతో ఆశ్చర్యం వేస్తున్నది
- ట్రైనీ సివిల్ సర్వెంట్లు
- క్షేత్రస్థాయిలో పథకాల పరిశీలన



రేణికుంటలో సామాజిక ఇంకుడుగుంతను పరిశీలిస్తున్న ట్రైనీ అధికారులు

**'తెలంగాణ పథకాలు అద్భుతం'.. 'గ్రామీణ స్థాయిలో ఇన్ని వసతులు నేనెక్కడా చూడలేదు'.. 'మా బంధువుల ఇండ్లకు వెళ్తే వసతులు లేక ఉండ బుద్ధికాదు'.. 'మౌలిక వసతుల కల్పనలో తెలంగాణ ప్రభుత్వ ఆశయం గొప్పది'.. ఇవి ఎవరో అంటున్న మాటలు కాదు. సాక్షాత్తు జాతీయ స్థాయిలో ఉద్యోగం పొంది, తెలంగాణ గ్రామాల్లో పరిశీలనలో భాగంగా శిక్షణ పొందడానికి వచ్చిన ట్రైనీ సివిల్ సర్వెంట్ల మనోగతం..**

తిమ్మాపూర్, అక్టోబర్ 20: జాతీయస్థాయిలో యూపీఎస్సీ పరీక్షలు రాసి ఆరు నెలల క్రితం సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ విభాగంలో అసిస్టెంట్ సెక్షన్ అధికారులుగా ఉద్యోగం పొందిన వారు గ్రామాల్లో పర్యటించడానికి మండలానికి వచ్చారు. శిక్షణలో భాగంగా ఢిల్లీకి చెందిన కార్తీక్, బెంగళూరుకు చెందిన తరుణ్‌కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన వెంకటేశ్, ఢిల్లీకి చెందిన దివ్యాయ్, ఉత్తరప్రదేశ్‌లోని ఖాన్‌పూర్‌కు చెందిన సచిన్ రేణికుంటకు వచ్చారు. వీరు శిక్షణలో భాగంగా రేణికుంట చుట్టుపక్కల గ్రామాల్లో అధికారులతో కలిసి పర్యటించారు. ఇక్కడి పంటలు, గ్రామాల్లో వసతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ప్రభుత్వం చేస్తున్న పథకాలను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. పంటల మార్కెటింగ్, రైతువేదికలు అద్భుతమని కొనియాడారు. పెట్టుబడికి రైతుబంధు, ప్రమాదవశాత్తు మరణిస్తే రైతుబీమా అన్నదాతలకు ఎంతో అండగా ఉంటున్నాయన్నారు. గ్రామాల్లో వసతులు పట్టణాలను దీటుగా ఉన్నాయని పేర్కొన్నారు. వీరికి రేణికుంట సర్పంచ్ బోయిని కొమురయ్య వసతి ఏర్పాటు చేయగా.. అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు.

### యూపీ కన్నా చాలా బెటర్..



మాది ఢిల్లీ. మాదంతా నగరమే అయినా ఇక్కడికి అక్కడికి తేడాను గుర్తించలేదు. కానీ ఉత్తరప్రదేశ్‌లోని మా బంధువుల ఇంటికి వెళ్తే మాత్రం అక్కడ రెండు, మూడు రోజులు ఉండలేము. రోడ్లు, కరెంటు ఉండదు. కానీ మేము ట్రైనింగ్‌కు వచ్చినవి పల్లెటూర్లయినప్పటికీ పట్టణాలతో సమానంగా వసతులున్నాయి. తెలంగాణ ప్రభుత్వం చాలా బెటర్‌గా స్కీమ్స్ డెవలప్ చేసింది. తెలంగాణలో నివసిస్తున్న గ్రామాల ప్రజలు ఎంతో అదృష్ట వంతులు.

-కార్తీక్, ట్రైనీ అధికారి (ఢిల్లీ)

### వసతులు అద్భుతంగా ఉన్నాయి



తెలంగాణ గ్రామాలు అద్భుతంగా ఉన్నాయి. ఇక్కడి ప్రభుత్వం ప్రజల కోసం మంచి స్కీమ్స్ ప్రవేశపెట్టింది. మా దగ్గర సిటీలో తప్ప బయట గ్రామాల్లో ఇంతటి వసతులు ఊహించలేం. సామాజిక ఇంకుడు గుంతలు అద్భుతం. ఇలాంటి పథకాలు దేశంలో ఎక్కడా కనిపించవు. రైతుబంధు, బీమా, వేదికలు ఇలా రైతుల కోసమే ఇన్ని పథకాలా.. మహిళా సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి పథకాలు కూడా బాగున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం చాలా బాగుంది.

- తరుణ్ కుమార్, ట్రైనీ అధికారి (బెంగళూరు)

### పథకాలను చూసి ఆశ్చర్యపోతున్నారు



మన ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి మా తోటి ట్రైనీ అధికారులు అబ్బురపడుతున్నారు. వారి ప్రాంత పరిస్థితులను, మన దగ్గర సౌకర్యాలను కంపేర్ చేస్తూ చెప్తుంటే ఒకింత గర్వంగా ఉంది. మన దగ్గర అమలు చేస్తున్న పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడంలేదు. అందుకే వీళ్లందరికీ ఆశ్చర్యంగా ఉంది. ఇక్కడి గ్రామాల్లో అభివృద్ధి, రైతాంగంలో వచ్చిన విప్లవాత్మక అంశాలు మా ట్రైనింగ్‌కు ఎంతగానో ఉపయోగపడనున్నాయి.

-గుగులోతు వెంకటేశ్, ట్రైనీ అధికారి( భద్రాద్రి కొత్తగూడెం)

# పీవీని అవమానించింది కాంగ్రెస్సే

- రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాల్సిందే
- ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీకి ఒక్క సీటు రాదు
- కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా..?
- నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు



మాట్లాడుతున్న నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు

కార్పొరేషన్, అక్టోబర్ 20: కరీంనగర్ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి దేశ ఆర్థిక పరిస్థితిని నిలబెట్టారని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు గుర్తు చేశారు. కానీ, అలాంటి వ్యక్తి చనిపోతే కనీసం ఢిల్లీలో స్థలం కూడా ఇవ్వకుండా అవమానానికి గురిచేశారని విమర్శించారు. రాహుల్‌గాంధీ ముందుగా ఆ కుటుంబానికి క్షమాపణ చెప్పి ఇక్కడికి రావాలని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎస్‌బీఎస్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నాయకులు పదవుల కోసం కొట్టుకోవడంతోనే సరిపోయిందని, ప్రజలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. కుటుంబం పేరిట రాజకీయాలు చేస్తున్నది మీరేనని విమర్శించారు. చెట్టు పేరు చెప్పుకున్న పండ్లు అమ్ముకునే తీరులో రాహుల్‌గాంధీ ఉన్నారని, గాంధీ పేరు చెప్పుకొని విదేశాల నుంచి దిగి వచ్చి ఎంపీగా గెలిచారని ఎద్దేవా చేశారు. కనీస అవగహన లేని, ఎరోప్లేన్ నడుపుకునే వ్యక్తిని ప్రధానిగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. అదే కేటీఆర్ మాత్రం తెలంగాణ ఉద్యమం నుంచి ప్రజల్లో ఉన్నారని, వారి ఆశీర్వాదాలతో ఎమ్మెల్యేగా గెలిచారని గుర్తు చేశారు. కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి సంస్థతో దేశ, విదేశాల్లో బతుకమ్మ పండుగ గొప్పతనాన్ని చాటి ఎంపీగా గెలిచారని చెప్పారు. ఇవన్నీ తెలియయకుండా మట్లాడడం సరికాదని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని రాహుల్‌గాంధీకి హితవు పలికారు. కుటుంబం పేరిట రాజకీయాలు చేస్తున్నదెవరలో ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. తెలంగాణను బలవంతంగా ఆంధ్రలో కలిపిన చరిత్ర కాంగ్రెస్‌ది అని విమర్శించారు. 1969లో 360 మందిని పిట్టల్లా కాల్చి చంపారని వాపోయారు. 14 ఏండ్లు అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణను సాధించుకున్న ఘనత కేసీఆర్‌ది అన్నారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా? అని ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో రేవంత్‌రెడ్డి తుపాకీ పట్టుకొని కరీంనగర్‌కు వచ్చిన సంగతి ప్రజలు మరిచిపోలేదన్నారు. ఆయనకు ఊడిగం చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు సిగ్గుండాలన్నారు. జీవన్‌రెడ్డి చౌకబారు విమర్శలు మానుకోవాలన్నారు. గత ఎన్నికల్లో ఇవే నాకు చివరి ఎన్నికలు అని ప్రజల వద్దకు వెళ్లినా జీవన్‌రెడ్డిని ప్రజలు ఆదరించలేదన్నారు. అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్‌కు అభ్యర్థులు కూడా లేని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవదని జోస్యం చెప్పారు. సమావేశంలో కార్పొరేటర్లు వాల రమణారావు, గందె మాధవి, నాయకులు మేచినేని అశోక్‌రావు, కాశెట్టి శ్రీనివాస్, వేణు, చంద్రమౌళి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఆర్మీలో ఉద్యోగాలు

కొత్తపల్లి, అక్టోబర్ 20 : జిల్లాకు చెందిన ఇద్దరు యువ అథ్లెట్లు ఆర్మీలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఏ సాయిమనోజ్, సీహెచ్ సందీప్ ఇటీవల వీరిద్దరూ ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ అర్హత పరీక్షలో విజయం సాధించారు. అనంతరం ఖమ్మంలో నిర్వహించిన ఫిజికల్ టెస్ట్‌లో 100 మార్కులకు గాను వంద మార్కులు సాధించి సత్తాచాటారు. మనోజ్ ఈ నెల 28న బెంగళూరు ట్రైనింగ్ సెంటర్‌లో రిపోర్ట్ చేయాల్సి ఉండగా, సీహెచ్ సందీప్ ఈ నెల 25న నాసిక్‌లో రిపోర్టు చేయాల్సి ఉంది. జాతీయస్థాయి క్రీడాకారులైన వీరు రాష్ట్రస్థాయిలో అనేక పతకాలు సాధించారు. ఈ అనుభవం వీరికి సైనిక ఎంపిక పోటీల్లో తోడ్పడిందని వీరికి శిక్షణ ఇచ్చిన కోచ్ వరుణ్ పేర్కొన్నారు. ఇండియన్ ఆర్మీలో ఉద్యోగాలు సాధించిన వీరిని అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, కడారి రవి, కోశాధికారి హరికిషన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీడీ ఎస్ నాగేశ్వరరావు తదితరులు అభినందించారు.

# కాంగ్రెస్ బలహీనతలతోనే బీజేపీ రాజ్యమేలుతోంది

కలెక్టరేట్, అక్టోబర్ 20 : ఏడు దశాబ్దాలుగా దేశాన్నేలిన కాంగ్రెస్ తప్పిదాలు, బలహీనతల ఆసరాతోనే నేడు దేశంలో బీజేపీ రాజ్యమేలుతుందని, ఎంఐఎం ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని దారుసలాంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మట్లాడారు. నగరంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సభలో పాల్గొన్న రాహుల్‌గాంధీ ఎంఐఎంపై చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కండ్లున్న కబోది కాంగ్రెస్ అయితే, నోరున్నా మాట్లాడలేని దద్దమ్మ రాహుల్‌గాంధీ అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో దేశంలో మత కల్లోలాలు తారాస్థాయికి చేరాయని గుర్తు చేశారు. బాబ్రీ మసీదు కూల్చివేత, గుజరాత్‌లో ముస్లింల ఊచకోతకు ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీయేనని ధ్వజమెత్తారు. ఈ రెండు ఘటనలు జరిగినపుడు దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అరాచకాలను అడ్డుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు. ఫలితంగా వందలాది మంది ముస్లింలు తమ జీవితాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బాబ్రీమసీదును కూల్చివేసిన శివసేనతో కలిసి మహారాష్ట్రలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. ఎంఐఎంను మతతత్వ పార్టీగా పేర్కొనడం రాహుల్ అవివేకానికి నిదర్శనమని చెప్పారు. తమ పార్టీ సెక్యులర్ విధానాలు అవలంబిస్తుండడంతోనే రాహుల్ నానమ్మ ఇందిరాగాంధీ నాడు దారుసలాంకు వచ్చారని గుర్తు చేశారు. బీజేపీ, ఆరెస్సెస్‌తో కొట్లాడే దమ్ములేక, దేశవ్యాప్తంగా తమ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక నిందలు వేస్తున్నారని విమర్శించారు. ముస్లింలకు కాంగ్రెస్ మద్దతుగా నిలిస్తే, రాజస్థాన్‌లో ఇద్దరు ముస్లింల హత్య జరిగినపుడు, ముంబైలో కదులుతున్న రైల్లో కాల్పులు జరిగిన సందర్భంలో రాహుల్‌గాంధీ ఎందుకు స్పందించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు రావడంతోనే అధికార కాంక్షతో ముస్లింలపై సవతి తల్లి ప్రేమ ఒలుకబోయడం సిగ్గుచేటని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంఐఎం అగ్రనేతలు, ముస్లిం యువతపై అక్రమంగా కేసులు బనాయించి, జైల్లో పెట్టిన నీచ చరిత్ర కాంగ్రెస్‌దని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీ నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థుల్లేక, ఆర్ఎస్ఎస్, బీజేపీ నుంచి వచ్చిన వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి పోటీకి నిలుపుతుండడం ఆపార్టీ దుస్థితిని తేటతెల్లం చేస్తుందన్నారు. ఎంఐఎం నాయకుడు అబ్బాస్ షమీ మాట్లాడుతూ, 2019లో కొంత మంది కాంగ్రెస్ నాయకులు బీజేపీతో చేతులు కలుపడంతోనే తెలంగాణలో నలుగురు బీజేపీ ఎంపిలు గెలిచారన్నారు. రాష్ట్రంలో బీజేపీకి బీ టీంలా కాంగ్రెస్ మారిందన్నారు. రెండు శతాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ ఎంఐఎంను చూసి భయపడడం వెనుక ఆంతర్యమేంటో ప్రజలకు తేటతెల్లమవుతుందన్నారు. కాంగ్రెస్ తప్పిదాలు కప్పిపుచ్చుకునేందుకు ఎంఐఎంపై నిందలేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో ఆ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, నాయకులు అఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ, ఖమ్రుద్దీన్ ఖాజా, అతిఫ్‌అతినా, ఇబ్రహీం, అఖిల్ ఫిరోజ్, షర్ఫొద్దీన్, జహీరాభానూ పాల్గొన్నారు.